పత్రికాప్రకటన కాకినాడ నవంబరు18, 2019.

ఈ నెల 20వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ నవశకం కార్యక్రమాన్ని సజావుగా చేపడుతున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ తెలిపారు. అమరావతి నుండి సివిల్ సప్లయిస్ సెక్రటరీ కోనశశిధర్ వైఎస్ఆర్ నవశకంపై జిల్లా కలక్టర్లతో వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించారు. సోమవారం కలక్టర్ తన సమావేశపు మందిరం నుండి జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరేన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ నవశకం వాలంటీర్ల ద్వారా చేపట్టే సర్వేలో భాగంగా బియ్యం, ఆరోగ్యశ్రీ, పింఛన్, పీజ్ రియంబర్స్మెంట్ కార్డుల జారీ ప్రక్రియను వివరించారు. ఈ నెల 20వ తేదీన గ్రామ పంచాయితీల వద్ద గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతి నిధుల సమక్షంలో లబ్ధిదారుల జాబితాపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 20వ తేదీ నుండి నిర్వహించే లబ్ధిదారుల సర్వేలో భాగంగా వాలంటీర్లకు సంబంధించిన మేపింగ్ పూర్తి చేయడంతో పాటు సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా సర్వే నిర్వహించనున్నట్లు కలక్టర్ తెలిపారు. జిల్లాకు సంబంధించి 246 గ్రామ సచివాలయాల డేటా నమోదు సమస్యలున్నాయని వీటిని త్వరితగతిన పూర్తి చేస్తామని కలక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)